# ఆర్థిక సాయం పాలసీ

ఆరోగ్య బీమా లేని లేదా తమ ఆసుపత్రి బిల్లులు చెల్లించడం కొరకు సాయం అవసరమైన రోగులకు సహాయం అందించాలని BJC కోరుకుంటోంది. లాభాపేక్ష లేని ఆరోగ్య సంరక్షణ సంస్థగా, BJC మరియు మా సభ్య ఆసుపత్రులు మరియు ఆరోగ్య సంరక్షణ సంస్థలు మెరుగైన ఆరోగ్యం మరియు ఆరోగ్య సంరక్షణ ద్వారా మేం సేవలందించే రోగులు మరియు సమాజాల పట్ల సంరక్షణ వహిస్తాం.

మా సిబ్బందికి మీకు ఈ విషయాల్లో సాయం అందిస్తారు:

- కొత్త మార్కెట్‌ప్లేస్ ద్వారా ఆరోగ్య బీమాకు అప్లై చేయడం
- మెడిక్‌ఎయిడ్ సాయం కొరకు అప్లై చేయడం
- BJC ద్వారా ఆర్థిక సాయానికి మీరు అర్హులా కాదా అనే విషయాన్ని తెలుసుకోవడంలో

**BJC ఆర్థిక సాయం**

మొట్టమొదట, మీ ఆరోగ్య పరిస్థితులు మీ సంరక్షణపై ప్రభావం చూపించవు రోగులందరినీ కూడా మర్యాదగా మరియు నిష్పాక్షికంగా చూడబడుతుంది నిర్ధిష్ట ఆదాయ మార్గదర్శకాలను కలిగిన రోగులు తగ్గించబడ్డ ఆసుపత్రి ఛార్జీలు మరియు దీర్ఘకాలిక, వడ్డీ రహిత చెల్లింపు ప్లాన్‌లతో సహా BJC ఆర్థిక సాయం పొందడానికి అర్హత కలిగి ఉండవచ్చు. ఆర్థిక సాయానికి అర్హత కలిగిన రోగులకు, అటువంటి సంరక్షణకు బీమా కవరేజీ ఉన్న వ్యక్తులకు సాధారణంగా బిల్లు చేసే మొత్తాల కంటే తక్కువ మొత్తాలు బిల్లు చేయబడతాయి. సాధారణంగా బిల్లు చేసే మొత్తాలు మరియు వాటి యొక్క గణాంకాలను (insert number)కు కాల్ చేయడం ద్వారా లేదా www.bjc.org వద్ద పొందవచ్చు.

ఒకవేళ మీరు బీమాను కలిగి ఉండి, మీ కవరేజీ గురించి లేదా మీరు పొందే ప్రయోజనాల యొక్క స్థాయి గురించి ఏమైనా ప్రశ్నలున్నట్లయితే, దయచేసి మీ బీమా ప్రదాతను సంప్రదించండి. బీమా లేని రోగులు ఆటోమేటిక్‌గా బిల్లు చేయబడ్డ ఛార్జీలపై 40శాతం డిస్కౌంట్ పొందుతారు మరియు సాయం కొరకు పరిగణించబడతారు. సర్వీస్ యొక్క రకం మరియు ఆర్థిక సాయం యొక్క స్థాయిని బట్టి, పాక్షికంగా చెల్లింపు జరపాల్సి రావొచ్చు. మీ యొక్క అభ్యర్థన మేరకు మేం మీకు ఆర్థిక సాయం పాలసీ ఆదాయం మరియు డిస్కౌంట్ ఛార్జీలను మీకు అందించవచ్చు.

ఆమోదించబడ్డ ఆర్థిక సాయం, ఆమోదించబడ్డ తేదీ నుంచి 12నెలలపాటు అమల్లో ఉంటుంది. ఈ నిర్ధిష్ట కాలపరిమితిలో సేవలు కలిగి ఉన్న రోగులు మమ్మల్ని సందర్శించడం ద్వారా లేదా (insert

number) కు కాల్ చేయడం ద్వారా మాకు తెలియజేయవచ్చు, తద్వారా ఆర్థిక సాయం వర్తింప చేయవచ్చు.
ఆర్థిక సాయం అర్హతా ప్రమాణాలకు మినహాయింపు అనేది వ్యక్తిగత ప్రాతిపదికన పరిగణనలోకి తీసుకోబడుతుంది.

**ఆర్థిక సాయం కొరకు దరఖాస్తు చేయడం**

మీరు మీ యొక్క ఆర్థిక సాయానికి- మీ సంరక్షణ సమయంకు ముందు లేదా ఆ సమయంలో లేదా తరువాత, మీ ప్రాథమిక బిల్లు చేసని 240 రోజుల్లో ఎప్పుడైనా అప్లై చేయవచ్చు. సాయం కొరకు ఎలా అప్లై చేయాలనే దాని గురించిన సమాచారాన్ని మీ బిల్లుతో పాటుగా మేం పంపుతాం. ఏదైనా BJC ఫెసిలిటీ వద్ద అభ్యర్థించడం ద్వారా, మరియు మా వెబ్‌సైట్‌లు[www.bjc.org](http://www.bjc.org)వద్ద కూడా అప్లికేషన్ ఫారాలు లభ్యం అవుతాయి. అప్లికేషన్‌కు ఆదాయపన్ను రిటర్న్ లేదా ప్లేచెక్ స్టబ్ వంటి ఆదాయరుజువులు అవసరం అవుతాయి. ఆదాయ ధృవీకరణ కొరకు ఉపయోగించే డాక్యుమెంట్‌ల కొరకు ఉదాహరణలను అప్లికేషన్ ఫారంలో కనుగొనవచ్చు.

మెడిక్ఎయిడ్ కొరకు నమోదు చేసుకున్న లేదా రాబోయే ఆరునెలల్లో గేట్‌వే టూ బెటర్ హెల్త్ కొరకు అర్హత కలిగిన రోగులు మెడిక్ఎయిడ్ ద్వారా కవర్‌కాని వైద్య సేవల కొరకు ఆర్థిక సాయం పొందడానికి ఆటోమేటిక్‌గా అర్హతను కలిగి ఉంటారు. ( ఒకవేళ గత మెడిక్ఎయిన్ ఎన్‌రోల్‌మెంట్ గర్భధారణ వల్ల అయినప్పుడు మాత్రమే మినహాయింపు ఉంటుంది. అటువంటి సందర్భంలో, మీరు ఇంకా ఆర్థిక సాయం కొరకు అప్లై చేయవచ్చు.)

దీనికి అదనంగా, రోగి యొక్క ఆర్థిక మరియు/లేదా సామాజిక- ఆర్థిక పరిస్థితిని అంచనా వేసే స్టాండర్డ్ ఎనలిటిక్ అప్రోచ్ ఉపయోగించడం ఆధారంగా ఆర్థిక సాయం కొరకు రోగులు ఆమోదాన్ని పొందవచ్చు. ఈ తరహా సాయం కొరకు అర్హత కలిగి ఉండటం ద్వారా భవిష్యత్తు ఖాతాలపై సాయం కొరకు రోగి ఆటోమేటిక్‌గా అర్హత కలిగి ఉండడు.

**ఆర్థిక సాయం కొరకు మెడికల్ క్వాలిఫికేషన్‌లు**

BJC ఆసుపత్రులు, ఎలాంటి మినహాయింపులు లేకుండా, ఎమర్జెన్సీ ట్రీట్‌మెంట్ అండ్ యాక్టివ్ లేబర్ యాక్ట్ (EMTALA) యొక్క ఆవశ్యకతలకు అనుగుణంగా చెల్లింపులు జరిపే సామర్థ్యం లేదా ఆర్థిక

సాయానికి అర్హత కలిగి ఉండటం అనేదానితో సంబంధం లేకుండా, **అత్యవసర వైద్య సంరక్షణ** కోరుకునే రోగులందరికీ కూడా వైద్య సంరక్షణ అందించబడుతుంది.

ఎమర్జెన్సీ మరియు వైద్యపరంగా అవసరమైన సేవల కొరకు మాత్రమే ఆర్థిక సాయం లభ్యం అవుతుంది. కాస్మోటిక్ సర్జరీ వంటి ఎలక్టివ్ ప్రొసీజర్లకు ఇది వర్తించదు. బీమా కంపెనీ లేదా ప్రభుత్వ కార్యక్రమం వంటి తృతీయపక్షాల ద్వారా చెల్లించబడే మీ సేవలకు సంబంధించిన భాగానికి కూడా ఇది వర్తించబడదు.

మిస్సోరీ మరియు ఇల్లినాయిస్‌లతో జీవించే రోగులకు మాత్రమే ఆర్థిక సాయం లభ్యం అవుతుంది. BJC యొక్క ఆర్థిక పాలసీ కింద చేర్చని ప్రొవైడర్‌ల యొక్క జాబితాను (insert number)కు కాల్ చేయడం ద్వారా పొందవచ్చు లేదా ఎలక్ట్రానిక్ రూపంలో www.bjc.org వద్ద పొందవచ్చు.

**ఆర్థిక సాయం కొరకు ఆదాయ మార్గదర్శకాలు**

మీరు అందుకునే ఆర్థిక సాయం అనేది ప్రతి సంవత్సరం అమెరికా ప్రభుత్వం ద్వారా సెట్ చేయబడ్డ ఫెడరల్ ప్రావర్టీ లెవల్ ఆధారంగా ఉంటుంది. డిస్కాంట్ పొందడం కొరకు అర్హత సాధించడానికి, మీ కుటుంబ ఆదాయం ఫెడరల్ ప్రావర్టీ లెవల్‌కు మూడురెట్లు మించరాదు (300 శాతం) మీ యొక్క అభ్యర్థన మేరకు ఈ ఆదాయపు స్థాయిల్ని చూపించే ఆర్థిక సాయం పాలసీ ఆదాయం మరియు డిస్కాంట్ ఛార్జీలను మీకు అందించవచ్చు. మీ ఆదాయానికి అదనంగా, డిస్కాంట్ మీ కుటుంబం యొక్క పరిమాణాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటుంది. ఒక సంవత్సరంలో $100,000 కుటుంబ ఆదాయం ఉన్న రోగులు, వారి యొక్క కుటుంబ పరిమాణంతో సంబంధం లేకుండా BJC సాయాన్ని పొందలేరు. ఆల్టన్ మెమోరియల్ ఆసుపత్రి వద్ద సేవల్ని అందుకుంటున్న బీమాలేని ఇల్లినాయిస్ నివాసితులు, ఇల్లినాయిస్ బీమాలేని రోగుల డిస్కాంట్ చట్టం కింద అదనపు డిస్కాంట్‌లను పొందడానికి అర్హత కలిగి ఉంటారు.

**విపత్తు ఘటనల్లో ఆదాయ మార్గదర్శకాలు**

ఏదైనా విపత్కర వైద్య ఘటన జరిగినట్లయితే, సాధారణంగా ఆర్థిక సాయానికి అర్హత పొందే రోగులకు సాయం మంజూరు చేయబడుతుంది. ప్రత్యేక పరిస్థితుల్లో, రోగి యొక్క చెల్లింపు బాధ్యతలు 12 నెలల కాలంలో వార్షిక కుటుంబ ధాయంలో 25శాతం మించరాదు.

**మరిన్ని వివరాలు తెలుసుకోండి**

BJC ఆర్థిక సాయం పాలసీ మరియు అప్లికేషన్ గురించి మీరు మరింత సమాచారాన్ని పొందవచ్చు, లేదా **ఇక్కడ పేర్కొన్న నెంబర్లు** 314-362-8400 **టోల్ ఫ్రీ** 855-362-8400. ద్వారా పేషెంట్ సర్వీసెస్ రిప్రజెంటివ్‌తో మాట్లాడటం ద్వారా రాతపూర్వక నోటిస్ లేదా కమ్యూనికేషన్‌ని ఎలక్ట్రానిక్‌గా పొందవచ్చు. సమాచారం మరియు దరఖాస్తు ఫారం www.bjc.org వద్ద లభ్యం అవుతుంది.

ఆర్థిక సాయం గురించి అడగడం కొరకు దయచేసి మొహమాటపడవద్దు. మీకు సాయం చేయడం కొరకు ఇక్కడ ఉన్నాం.